# మనసుల్ని



తిరుమలశ్రీ

రాత్రి పదకొండయింది.

పారిస్ నుంచి అడయార్ వెళ్తూంటే బీచ్ రోడ్‌లో సముద్రం మీదుగా వస్తున్న చల్లటి గాలి శరీరానికి, మనసుకు కూడా సేదదీర్చినట్లుంది. వెన్నెల రాత్రులు కావడంతో మంద్రంగా ఎగసి పడుతున్న సముద్ర జలాలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. కెరటాలు ఒడ్డుని తాకాలని పరుగులు పెడుతూంటే, వాటిని వారిస్తున్నట్లుగా సముద్ర హెూరు ఎడతెరిపి లేకుండా వినిపిస్తోంది. తెల్ల టి నురగలతో వెండి జలతారు అంచులు నీలి రంగు దుపట్టాను కప్పుకున్నట్లుంది సముద్రం... కాసేపు మెరీనా బీచ్‌లో చల్లటి ఇసుకపాన్పుమీద దొర్లాలనిపించింది. కానీ అది సమయం కాదని వూరుకున్నాను.

ఎందుకో హఠాత్తుగా మోనిక మదిలో మెది లింది. ఆఖరుసారి ఆమెను కలిసింది, ఆమెతో ఘర్షణపడిందీ ఈ బీచ్‌లోనే. ఆ సంఘటన గుర్తు కొచ్చేసరికి టీవీ డెయిలీ సీరియల్ చూసినట్లు మనసంతా చికాకుగా అయిపోయింది...

* * *

ఆరోజు మునుమాపటి వేళ బీచ్‌లో– సగం లోనే విరిగి, నిరుత్సాహం చెందకుండా, ఆగ కుండా ఎగసి పడుతున్న అలలను తిలకిస్తూ, సముద్రుడి హెూరులోని సందేశాన్ని అర్ధంచేసు కోవడానికి ప్రయత్నిస్తూ, ఏదో ఆలోచిస్తూ వుం డిపోయాను. ఎప్పుడు వచ్చిందో మోనిక వచ్చి నా వొళ్ళో వాలిపోయింది. నేను తేరుకునే లోపు నే నా వక్షానికి హత్తుకుపోయి, నా మెడకు చేతులు చుట్టేసి, తన పెదవులు నా పెదవులతో కలిపి గాఢంగా చుంబించింది. ఎగసి పడుతున్న ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసాలు నన్ను వుక్కిరిబిక్కిరి చేస్తూంటే... ఆమె రాసుకున్న 'ఇంటిమేట్' పరి మళం మత్తెక్కిస్తూంటే... నాకు తెలియకుండానే ఆమె వీపు చుట్టూ చేతులు బిగించి బలంగా ఆమెను నా బిగి కౌగిట్లో బిగించేసాను. తమకం తో నాశరీరానికి అల్లుకుపోయిందామె... అయి తే అది క్షణకాలం మాత్రమే!

హఠాత్తుగా వాస్తవం, వివేకం వెన్నుతట్టడం తో చటుక్కున ఆమెను విడిపించుకుని, దూరం గా జరిగాను. ఆమె ఇంకా పెనవేసుకుంటూం టే, 'సారీ' అంటూ వెనక్కి త్రోసాను. ఆ బలహీన క్షణానికి బానిసనయినందుకు సిగ్గు వేసింది నాకు. ఆ తరువాత – ముసుగు తొలగిన ఆమె మనసు... మా మధ్య ఘర్షణ...

ఏడాది క్రితం ఎమ్.బి.ఏ. పూర్తిచేసి, మా ఫ్యామిలీ బిజినెస్‌లో చేరాను నేను. ఆ సమయం లోనే మోనికతో పరిచయమయింది. నాతో అతి చనువు పెంచుకుంటూ నాకు దగ్గరవ్వాలని ప్ర యత్నించేదామె. నన్ను ప్రేమిస్తున్నానంది. పెళ్లి చేసుకుందామంది. ఆమె ప్రపోజల్స్‌ని సున్నితం గా తిరస్కరించాను నేను. ఐ.ఐ.ఎమ్. లో నా క్లాస్‌మేట్ అయిన పూజను ప్రేమించాను. త్వర లోనే ఆమెను పెళ్ళాడబోతున్నాను. ఆ విషయ మే చెప్పాను మోనికతో.

తనను పెళ్ళాడకపోతే ఆత్మహత్య చేసుకుం టానంది. అందుకు కారణం నేనేనని ఓ వుత్తరం రాసి పెడతానని బెదిరించింది కూడా. పాతిక లక్షలిస్తే తన దారిన తాను వెళ్ళిపోతానంది. కాదంటే సమాజంలో తనను గౌరవంగా బ్రతక నీయనంది. అప్పుడు బయటపడింది ఆమె అస లు రంగు. నా ఆస్తికి ఎరవేసిందన్న సత్యం బోధపడింది నాకు. ఆమె చెంప పగులగొట్టా ను... అది జరిగి వారం రోజులయింది...

* * *

ఎవరో వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి నా కారుకు అడ్డం పడడంతో సడన్ బ్రేక్ వేసాను.

నా ఆలోచనల గొలుసు చటుక్కున తెగింది. వెంట్రుకవాసిలో ప్రమాదం తప్పింది. నా గుండెలు అదిరాయి.

అతను నా దగ్గరకొచ్చి "నన్ను గూండాలు తరుముతున్నారు... కాపాడండి" అన్నాడు కంగారుగా. అతని భుజంనుంచి రక్తం కారుతోంది. దుస్తులు రక్తంతో తడిసిపోతున్నాయి. చేత్తో భుజంనొక్కి పడుతున్నాడు. బాధను పళ్లబిగువన అదిమి పడుతున్నాడు.

ఆ అపరిచితుణ్ణి కారులో ఎక్కించుకోవడం ఎంతవరకు సేఫ్? అనే మీమాంసలో వుండగానే, స్టేడియం వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు మా వైపు పరుగెత్తుకురావడం కనిపించింది. వారి చేతుల్లో ఆయుధాలు వున్నాయి.

"వాళ్లొచ్చేస్తున్నారు ప్లీజ్...!" అన్నాడతను ఆందోళనగా.

మరి ఆలోచించలేదు నేను. బ్యాక్‌డోర్ ఓపెన్ చేసాను. చటుక్కున ఎక్కికూర్చున్నాడతను. కారు స్టార్ట్‌చేసి, యాక్సిలేటర్ బలంగా తొక్కాను.

కారు వెనుక కొంతవరకూ పరిగెత్తి, అందుకోలేక ఫ్రస్టేషన్‌తో కారు పైకి షూట్‌చేస్తూ ఆగిపోయిన దుండగులు మిర్రర్‌లో కనిపించారు నాకు.

* * *

ఆలిండియా రేడియో దాటి శాంథోమ్‌లో ప్రవేశించాం. మిర్రర్‌లో వెనుక కూర్చున్న వ్యక్తిని చూసాను. ముప్పయ్యేళ్లుంటాయి. మనిషి పొడగరి, వెల్ బిల్ట్. ముఖంలో రఫ్‌నెస్ కనిపిస్తోంది. బ్లాక్ జీన్స్‌మీద లైట్ ఎల్లో షర్ట్ తొడిగాడు. భుజంమీది గాయంనుంచి కారుతున్న రక్తాన్ని ఆపడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు. బాధ అతని వదనంలో ప్రస్ఫుటమవుతోంది.

'చాలా థాంక్స్... నా ప్రాణాలు కాపాడారు" అన్నాడతను.

"ఎవరు నువ్వు? వాళ్లు నిన్నెందుకు చంపాలనుకుంటున్నారు?" అడిగాను.

"నాపేరు శ్రీహరి. వాళ్లెవరో నాకు తెలీదు" మాట నీరసమయిపోయింది అతనికి.

"నువ్వెక్కడికి వెళ్లాలి?"

"మీరెక్కడ దింపినా సరే" అంటూనే సీట్లో వొరిగిపోయాడతను.

గుండె గుభేల్‌మంది నాకు. ఎంత పిలిచినా పలకలేదతను. కారాపి గబగబా బ్యాక్‌డోర్ తీసి చూసాను. చచ్చిపోయాడేమోనని. ఊపిరాడుతోంది. రక్తస్రావం అధికం కావడంతో తెలివి తప్పింది.


కర్తవ్యం వెన్ను తట్టడంతో వెంటనే కారుని లజ్‌వైపు మళ్ళించాను. నాకు బాగా తెలిసిన ఓ నర్సింగ్‌హోమ్‌లో అతన్ని చేర్పించాను. నా పలుకుబడినిబట్టి ఎక్కువ ప్రశ్నలు వేయకుండా తక్షణమే కేసు అటెండయ్యారు డాక్టర్స్. ఆపరేషన్ చేసి అతని భుజంలో వున్న బుల్లెట్‌ని తీసేసారు. డ్రస్‌చేసి సడేషన్ ఇచ్చారు. తెల్లవారేంత వరకూ మెలకువ రాదనిచెప్పారు. అవుటాఫ్ డేంజర్ అని చెప్పడంతో నా మనసు కుదుటపడింది.

అతని వివరాలు తెలుస్తాయేమోనని జేబులు వెదికితే పర్సు కనబడింది. అందులోని వస్తువులు రెండు నన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేసాయి.

ఒకటి – ఓ యువతి ఫొటో. ఆ యువతి – మోనిక! రెండవది – ఓ చిన్న అడ్రస్ స్లిప్. ఆ స్లిప్‌లో వున్న అడ్రస్ – నాదే!!

* * *

మర్నాడు నేను నర్సింగ్‌హోమ్‌కి వెళ్లేసరికి మెలకువగానే వున్నాడు శ్రీహరి. నన్ను చూడ




గానే కృతజ్ఞతతో కూడిన కళ్ళతో పలకరించి పైకిలేవబోయాడు. అతన్ని వారించి, పక్కనున్న కుర్చీలాక్కుని కూర్చున్నాను.

"ఇవాల్టికి అబ్జర్వేషన్లో వుంచి, రేపు డిశ్చార్జ్ చేస్తామన్నారు డాక్టర్" చెప్పాడతను. "ముక్కూ మొహం ఎరుగని నా ప్రాణాలు కాపాడారు. మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు."

"నా స్థానంలో ఎవరున్నా అదే చేసేవారు" అన్నాను. నా మస్తిష్కంలో ఆలోచనలు ఆర్బిట్ చేస్తున్నాయి... మోనిక ఫొటో అతని పర్సులో ఎందుకుంది? వారిద్దరికీ వున్న సంబంధం ఏమిటి? అతని వద్దకు నా అడ్రస్ ఎలా వచ్చిం ది? ఎందుకు?... వాటి జవాబులు తెలుసుకు నేంత వరకూ నా మనసు నిలిచేలా లేదు.

జేబులోంచి పర్సుతీసి శ్రీహరికి ఇస్తూ, "నీ వివరాలు తెలుస్తాయేమో మీ వాళ్ళకు కబురు పెట్టొచ్చని రాత్రి నీ పర్సు చూసాను" అన్నాను.

ఓ క్షణం ఆగి, "నీపర్సులోని ఫొటోలో వున్న అమ్మాయి నీ భార్యా?" అడిగాను.

"కాదు... నా కాబోయే భార్య" అన్నాడు నవ్వుతూ. "మోనిక నా మరదలు".

ఆశ్చర్యం వేసింది నాకు. తనకు ఓ బావ వున్నట్లు ఎప్పుడూ చెప్పలేదామె.

మళ్లీ అడిగాను – "నీ పర్సులో వున్న అడ్రస్ ఎవరిది?"

"నిన్న రాత్రి అతన్ని చంపడానికే బయలుదే రాను" అన్న అతని మాటలకు వులిక్కిపడ్డాను.

అదిచూసి నవ్వాడతను "భయపడ్డారా?" నేనూ నవ్వి, "నువ్వు జోక్ చేస్తున్నావని నాకు తెలుసు" అన్నాను.

అతని వదనం సీరియస్‌గా మారిపోయిం ది. "జోక్ కాదు... నిజమే" అన్నాడు.

తెల్లబోయి చూసాను. "అతన్నెప్పుడైనా చూ సావా?" అడిగాను. లేదన్నాడు.

"అతన్నెందుకు చంపాలనుకుంటున్నావ్?" ఆత్రుతను లోలోపలే అణచుకుని, పైకి కుతూహ

లం కనబరిచాను.

"మీరు నా ప్రాణదాతలు. అందుకే నిజం చెబుతున్నాను... చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్న నా మరదలు మోనికను మా అమ్మే పెంచి పెద్దచేసింది. మోనిక నా ప్రాణం. అయిదేళ్ల క్రితమే మా పెళ్లి జరగవలసింది. కానీ ఓ రౌడీ మోనికను రేప్ చేయబోతే కోపంతో వాణ్ణి చంపేసాను. అందుకు ప్రతిఫలంగా అయిదేళ్ల జైలు శిక్ష అనుభవించి ఈమధ్యే విడుదలై వచ్చాను" ఆగాడతను. మోనిక ఫోటోని ముద్దు పెట్టుకున్నాడు.

"ఎలాగో మోనిక అడ్రస్ తెలుసుకుని కలుసుకుంటే ఆమె చెప్పిన విషయం నా రక్తం మరిగించింది. మధు అనే వ్యక్తి మోసంతో ఆమెను నగ్నంగా వీడియో తీసాడట. తనను పెళ్లాడకపోతే దానిని ఇంటర్‌నెట్‌లో పెడతానని బెదిరిస్తున్నాడట. వాడి బెడద వదిలితేగానీ మా పెళ్ళి జరగదంది మోనిక. అందుకే అతన్ని చంపేయాలని నిశ్చయించుకున్నాను. నా మరదలిపై ఈగ వాలినా సహించలేను నేను" అతని దవడలు కోపంతో బిగుసుకున్నాయి.

"రాత్రి ఆ పనిమీదే బయలుదేరితే, మధ్యలో ఇదివరకు నా చేతిలో చచ్చిన రౌడీ తాలూకు మనుషులనుకుంటాను నా వెంట పడ్డారు".

అతన్ని నాపై వుసిగొలిపేందుకు మోనిక అల్లిన అద్భుతమైన కథ అది. అయితే ఆమె నన్ను హత్యచేయించేంత దూరం వెళ్తుందని కలలో కూడా అనుకోలేదు నేను.

"ముందుగా అతన్ని కలుసుకుంటే వివరాలు తెలుస్తాయేమో... వీడియో ఇచ్చేస్తాడేమో" అన్నాను.

"నో... నాకు భయపడి ఇచ్చేసినా, వాడు ఇంకో కాపీ తీయలేదని గ్యారంటీ ఏముంటుంది?" అన్నాడు.

కాసేపు నిశ్శబ్దం ఆవరించింది మామధ్య. నాబుర్రలో ఆలోచనలు రేసుగుర్రాల్లా పరిగెడుతున్నాయి.

"నీ దగ్గరున్న అడ్రస్‌లోని వ్యక్తి నాకు తెలుసు. ప్రతి శనివారం రాత్రి తేనంపేటలో వున్న గ్రాండ్ క్లబ్‌కి వస్తుంటాడు" అన్నాడు. అతని ముఖకవళికలను జాగ్రత్తగా గమనిస్తూ.

ఎక్సైట్‌మెంట్‌తో లేవబోయి, చేయి నొప్పెట్టడంతో 'అబ్బా' అంటూ కూలబడిపోయాడు శ్రీహరి.

"ఇంటిదగ్గరకంటే అలాంటిచోట చంపడం తేలికనుకుంటాను... ఇవాళ శుక్రవారం. అంటే వాడిచావుకు ముహూర్తం రేపేనన్నమాట!" అన్నాడు.

నా మొహం జేవురించడం అతను గమనించలేదు.


* * *

"హాయ్, హీరో!" అంటూ వచ్చి నన్ను కౌగిలించుకోబోయింది మోనిక గ్రాండ్ క్లబ్‌లో. నేను సున్నితంగా త్రోసివేయడంతో ముఖం మాడ్చుకుని కొంచెం దూరంగా జరిగి కూర్చుంది.

ఆ ప్రిస్టేజియస్ క్లబ్‌లో ఒక ఏసీ రూమ్ నా స్వంతం. అక్కడికి వచ్చే మెంబర్స్‌తో బిజినెస్ వ్యవహారాలు మాట్లాడేందుకని దాన్ని ప్రత్యేకంగా ఏర్పరచుకొన్నాను. శనివారం సాయంత్రం మోనికకు ఫోన్‌చేసాను... రాత్రికి క్లబ్‌లో కలవమని. అనుకున్నట్టే ఠంచన్‌గా వచ్చేసిందామె.

నా రూమ్‌లో కూర్చున్నాం. కావాలని గదిలో డిమ్‌లైట్ మాత్రం వేసాను.

"డబ్బు తెచ్చావా?" అడిగింది మోనిక ఆశగా.




"డబ్బేమిటి?" అన్నాను ఆశ్చర్యంగా.

"నేనడిగిన పాతిక లక్షలు!" అందామె.

"నీకు డబ్బిస్తానని ఎందుకనుకున్నావ్?" ప్రశ్నించాను.

ఆశ్చర్యంగా చూసింది. "మరైతే నన్నిక్కడకు ఎందుకు రమ్మన్నావ్?" అంది.

"నీ మనసు మారిందేమో తెలుసుకుందామని" అన్నాను.

"నాన్సెన్స్!" కోపంగా అరిచిందామె. "పాతిక లక్షలు ఇస్తావని, నా బాయ్‌ఫ్రెండ్ సలీమ్‌తో దుబాయ్ వెళ్లిపోవచ్చని వువ్విళ్లూరాను. యు హేవ్ స్పాయిల్డ్ మై ప్లాన్."

నవ్వాను... "నువ్వు సలీమ్‌తో వెళ్ళిపోతే మీ బావ శ్రీహరి మాటేమిటి?" అన్నాను.

ఉలిక్కిపడిందామె. "మా బావ సంగతి నీకెలా తెలుసు?" అంది అనుమానంగా.

"నన్ను చంపడానికి నువ్వతన్ని పురమాయించిన సంగతి కూడా తెలుసు నాకు" ఆ డిమ్ లైట్ వెలుతురులో ఆమె ముఖకవళికలను గమనించడానికి ప్రయత్నిస్తూ తాపీగా అన్నాను.

"ఔను... నాకు దక్కని నువ్వు ఇంకెవరికీ దక్కకూడదనే నిన్ను చంపమని శ్రీహరిని పురమాయించాను... నీ చావు వార్త కోసం ఎదురు చూస్తుంటే సర్‌ప్రైజింగ్‌గా నీ కాల్ వచ్చింది..." అందామె వుక్రోషంతో. "ఇప్పటికైనా మించిపోయిందిలేదు... పాతిక లక్షలు ఇస్తావో, ప్రాణాలిస్తావో డిసైడ్ చేసుకో. ఛాయిస్ ఈజ్ యువర్స్!"

"సరే... నిన్ను పెళ్లాడబోయే మీ బావకు నీ ప్రియుడు సలీం సంగతి తెలిస్తే ఏమవుతుందో ఆలోచించావా?"

"శ్రీహరిని నేను పెళ్లాడడమా!?" అంటూ ఫకాలున నవ్విందామె. "అయినా నిన్ను చంపాక అతను బయటుంటే కదా!"

"అంటే?" తెల్లబోయాను నేను.

"మా బావ ఓ సెంటిమెంటల్ ఫూల్. నేను తన కోసమే పుట్టానని, తనను తప్ప ఇంకెవర్నీ పెళ్లాడనని నమ్ముతున్నాడు. ఓసారి ఇలాగే

నాకు నచ్చిన వాడితో కలవబోతూ మా బావ కంటబడ్డాను. నెపం అవతలి వ్యక్తి మీదికి తోసేసాను. అంతే! శ్రీహరి వాణ్ణి చంపేసాడు. అయిదేళ్ల శిక్ష అనుభవించి ఈ మధ్యే జైలు నుంచి తిరిగొచ్చాడు..." చెప్పుకుపోతోందామె. "ఇప్పుడూ అదే జరుగుతుంది. నిన్ను చంపినట్లు తెలియగానే పోలీస్‌లకు ఫోన్ చేస్తాను. మళ్లీ లోపలికి వెళ్లిపోతాడు. ఈసారి తిరిగొస్తాడన్న

# AVM లిటిల్ స్టోరీస్




## నటన!

సాక్షాత్తూ సినిమా హీరోనే ప్రారంభించాడు... ఆ వై.యస్. ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌ని.

సినిమా మోజులో నగరానికి వచ్చే వారంతా మన హీరో గారిదే ఈ ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ అని అక్కడే చేరారు.

"నా పేరు మహర్షి... మీ వద్ద నటన నేర్చుకుందామని వచ్చాను" అన్నాడు మహర్షి.. ప్రిన్సిపాల్ వై.యస్.ని కలిసి.

"మిమ్మల్ని ఎక్కడో చూసాను. గుర్తుకురావట్లేదు..." అని కూడా అన్నాడు.

"నేను చెబుతాగా... ముందు ఫీజు కట్టి ఇన్‌స్టిట్యూట్‌లో చేరు"

"నటన అంటే ఏమిటి? ఎలా వుంటుంది చెప్పండి... ఇప్పుడే ఫీజు కట్టి చేరుతా!"

"నాకు అక్షరజ్ఞానంగాని, అభినయ పరిజ్ఞానం గానీ లేకుండా ఈ ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్నానా లేదా? అదే నటన అంటే"

"ఇదిగోనండీ... ఫీజు లక్ష రూపాయలు! ఇప్పుడు చెప్పండి... మిమ్మల్ని ఎక్కడ చూశానో!"

"నీ చిన్నతనంలో మీ ఇంట్లో 'సన్యాసి' అని ఒక పనివాడు వుండేవాడు గుర్తుందా?"

"ఆ .. నాకెందుకు తెలియదూ...? పని సరిగ్గా రాదని మా నాన్న వాడిని బయటకు పొమ్మన్నాడు."

"అతని పూర్తి పేరేంటి?"

"యెర్రి సన్యాసి!"

"ఆ పేరుని ఇంగ్లీష్‌లో పొడి అక్షరాలలో చెప్పు"

"వై.యస్."

"యస్... ఆ వై.యస్. నేనే"

అంతే అక్కడవున్న మినరల్ వాటర్ బాటిల్ని ఒక్క గుక్కలో తాగేశాడు మహర్షి!!

నమ్మకం లేదు. సలీమ్‌తో నా జీవితానికి అతని అడ్డు తొలగిపోతుంది. సో... ఒక దెబ్బకు రెండు పిట్టలు!"

"యూ మస్ట్ బీ జోకింగ్!" అన్నాను నేను. నువ్వంటే శ్రీహరికి ప్రాణం... సలీమ్ వల్లో పడి, నీ కోసం జెయిల్‌కి వెళ్లిన మంచి మనిషిని దూరం చేసుకోకు."

"షిట్!" అందామె లేచి నిలుచుంటూ... "ఇక్కడ నీ నీతులు వింటూ కూర్చోవడానికి రాలేదు నేను. డిసైడ్ ఫాస్ట్ - పణమో, ప్రాణమో!"

అదేక్షణంలో - 'సర్' మంటూ బుల్లెట్ ఒకటి వచ్చి మోనిక గుండెల్లోదూరింది. చిన్నగా కేక పెట్టి కుర్చీలోకి వొరిగి పోయిందామె. నిర్ఘాంతపోయాను నేను. తేరుకుని ట్యూబ్‌లైట్ ఆన్ చేసాను.

మోనిక గుండెల్లో నుంచి రక్తం వెల్లువయింది. మనిషిలో చలనం కనిపించకపోయేసరికి ముక్కు దగ్గర వ్రేలు పెట్టి చూసాను. ఊపిరి ఆగిపోయింది. నా గుండె ఝల్లుమంది.

బీరువా వెనుక నుంచి వచ్చాడు శ్రీహరి చేతిలోని పిస్టల్ లోంచి వస్తున్న పొగని నోటితో వూదుకుంటూ. సైలెన్సర్ అయివుంటుంది... అందుకే శబ్దం రాలేదు.

నిశ్చేష్టుడనయ్యాను. అది నేను ఎదురు చూడని మలుపు! ఆరోజు సాయంత్రం క్లబ్ బాయ్‌కి ఫోన్‌చేసి, నాకోసం ఎవరైనా వస్తే నాగదిలో కూర్చుండబెట్టమని చెప్పాను. కావాలనే క్లబ్‌కి ఆలస్యంగా వెళ్ళాను. అప్పటికే శ్రీహరి వచ్చి నా గురించి ఎంక్వయిరీ చేసి, నాగదిలోకి పంపబడ్డ విషయం కన్ఫర్మ్ చేసుకున్నాను. నేను వెళ్లేసరికి అతను గదిలో బీరువా వెనుక దాక్కున్నాడని నేనెరుగుదును. అందుకే మోనికను కావాలనే రెచ్చగొట్టాను. అహంభావి అయిన ఆమె బైటపడిపోయింది. మోనిక చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి నన్ను హత్య చేయాలనుకుంటున్న శ్రీహరి ఎదుట ఆమెను ఎక్స్‌పోజ్ చేయడమే నా ఉద్దేశం. కానీ అతను ఆమెను చంపుతాడనుకోలేదు.

"శ్రీహరీ!?" అరిచాను షాక్‌నుండి తేరుకుంటూ.

"నేనంతా విన్నాను మధుగారూ! ఆ మధు మీరేనన్న నిజం తెలీక మిమ్మల్ని మర్డర్‌చేయాలని వచ్చాను. మోనిక కపటనాటకం తెలుసుకున్నాక ఆమె కుచ్ఛితపు బుద్ధి గ్రహించాక ఆవేశం అపుకోలేకపోయాను" అన్నాడు శ్రీహరి.

"నిజం నీకు తెలియాలనే ఆమెనిక్కడికి రప్పించాను. ఆమె అసలు రూపం ఎక్స్‌పోజ్ చేసి నన్ను నేను కాపాడుకోవాలనుకున్నానే గానీ, నువ్వామెను చంపుతావనుకోలేదు..." నాకు తెలియకుండానే నాగొంతులో నిష్ఠూరం, కోపం తొంగిచూసాయి.

"చిన్నప్పట్నుంచీ నేను తనమీద పెంచుకున్న పిచ్చి ప్రేమను, నమ్మకాన్నీ వమ్ముచేసి నా మనసుతో ఆడుకున్న ఘోరవంచకి ఈమె. నమ్మకద్రోహి! సమాజానికి ఇలాంటివాళ్ళు చీడపురుగులు! మనుషుల్ని తినేవాళ్లనైనా క్షమించవచ్చునుగాని, మనసుల్ని తినేవాళ్లను అస్సలు క్షమించకూడదు! ఈమెకిదే సరైన శిక్ష" కోపంగా అంటున్నా, శ్రీహరి గొంతులో సుళ్లుతిరుగుతున్న బాధ నాకు తెలుస్తూనేవుంది. "దయచేసి పోలీస్‌లకు ఫోన్ చెయ్యండి. ఈ విషయంలో మీకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా చూసే పూచీనాది".

అతని పట్ల విపరీతమైన జాలివేసింది నాకు. కానీ చట్టమనేది ఒకటి ఉంది గదా!... అయిష్టంగానే ఫోన్ అందుకున్నాను. ●